ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.03.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టులు వాతావరణహితంగా, శక్తివంతంగా ఉండేలా కృషి సాగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంజనీరింగ్ అధికారులను కోరారు.
2. దబాయించడం, వేధించడం కాంగ్రెస్ ఏనాటి నుంచో అనుసరిస్తున్న సంస్కృతి అని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది ఆరోపించారు.
3. లోక్ సభకు రెండవ విడత జరిగే ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఈరోజు జారీ అయింది.
4. అరుణాచల్ ప్రదేశ్ ఇంతకుముందు, ఇప్పుడు, ఎప్పుడూ కూడా భారతదేశంలో విడదీయరాని అంతర్భాగమని విదేశీ వ్యవహారాల శాఖ ఈరోజు పునరుద్ఘాటించింది.

Prez-infrastructure

మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టులు వాతావరణహితంగా, శక్తివంతంగా ఉండేలా కృషి సాగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈరోజు రాష్ట్రపతి భవన్లో తమను కలిసిన కేంద్ర ప్రజా పనుల శాఖకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో మాట్లాడుతూ భవనాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం పటిష్టంగా, శక్తిమంతంగా, సుస్థిరంగా, పర్యావరణ హితంగా ఉండాలని అన్నారు. ఇంజనీర్లు తమ విధి నిర్వహణలో వినూత్నమైన విధానాలు అవలంబించాలని, దానివల్ల ఎటువంటి తక్షణ సవాళ్ళనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్రపతి తెలిపారు. యువ ఇంజనీర్లు  పాత పద్ధతులను విడనాడి పరస్పర సహకారం, దూరదృష్టి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగ పద్ధతులను అనుసరించాలని సూచించారు. కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, రోబోట్స్ వంటి వినూత్న సాంకేతిక పరిజ్ఞానం సంప్రదాయ ఆలోచన విధానాన్ని మారుస్తున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

ఎన్.ఎస్.డి.

PM LAWYERS LETTER

దబాయించడం, వేధించడం కాంగ్రెస్ ఏనాటి నుంచో అనుసరిస్తున్న సంస్కృతి అని ప్రధానమంత్రి నరేంద్రమోది ఆరోపించారు. న్యాయవ్యవస్థ నిజాయితీని ప్రశ్నించే చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ... న్యాయవాదుల బృందం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ కు రాసిన లేఖను సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఐదు దశాబ్దాల కిందట కాంగ్రెస్ నిబద్ధతతో కూడిన న్యాయవ్యవస్థ కావాలని తెలిపిందని, అంటే అటువంటి న్యాయవ్యవస్థ దేశం కోసం కాకుండా, తమ స్వార్థం కోసం కావాలనుకున్నదని

నరేంద్రమోది అన్నారు. అందుకే 140 కోట్ల మంది భారతీయులు ఆ పార్టీని తిరస్కరించడంలో వింతేమిలేదని అన్నారు.

ఎన్.ఎస్.డి.

**REV. 2ND PHASE NOTIFICATION**

లోక్‌సభకు రెండో విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఈరోజు జారీ అయింది. ఈ దశలో ఔటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని మిగిలిన భాగంతో పాటు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఔటర్ మణిపూర్ నియోజక వర్గంలోని కొంత భాగానికి తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి. కేరళలో 20 , కర్ణాటకలో 14 , రాజస్థాన్‌లో 13, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఎనిమిది , మధ్యప్రదేశ్‌లో ఏడు , అస్సాం, బీహార్‌లో ఐదు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్‌లో మూడు, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌లలో ఒక్కో స్థానంలో చొప్పున, రెండో దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 4వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. పోలింగ్ ఏప్రిల్ 26న జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాలు  కేంద్ర పాలిత ప్రాంతాలలో నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5వ తేదీన జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్లో, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 6వ తేదీన జరుగుతుంది.

\- ఎన్ ఎస్ డి

BIHAR NOMINATIONS

బీహార్ లో మొదటి దశ లోక్ సభ ఎన్నికలు జరిగే గయా, ఔరంగాబాద్, నవాడా, జమూయి స్థానాలలో నామినేషన్ల ప్రక్రియ ఈరోజు ముగిసింది. ఎల్లుండి నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 2 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు విధించారు. ఏప్రిల్ 19న పోలింగ్ జరుగుతుంది. ఈరోజు చివరి రోజు భారీగా అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మొదటి దశలో బిజెపి రెండు స్థానాల్లో, లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా ఒక్కో స్థానం నుంచి తమ అభ్యర్థులను నిలిపాయి. ఆర్.జె.డి

గ్రాండ్ అలియన్స్ అపోజీషన్ నాలుగు చోట్ల పోటీ చేస్తున్నది. కాగా, ఏప్రిల్ 26న జరిగే రెండవ దశ ఎన్నికల్లో కిషన్ గంజ్, ఖతీహార్, పుర్నియా, భాగల్పూర్, బంకా స్థానాల్లో నామినేషన్ల దాఖలు ఈరోజు ప్రారంభమైంది.

- ఎన్.ఎస్.డి.

BJP- JHARKHAND LS POLLS

ఝార్ఖండ్ లో బిజెపికి, సుదేష్ కుమార్ మహతో నేతృత్వంలోని అఖిల ఝార్ఖండ్ విద్యార్థి సంఘానికి మధ్య లోక్ సభ ఎన్నికల సీట్ల పంపకం ఖరారైంది. బిజెపి 13 స్థానాల్లో, విద్యార్థి సంఘం ఒక స్థానంలో పోటీ చేయనున్నాయి. బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమంలో తెలిపారు.

ఎన్.ఎస్.డి.

AP-STATE PROFILE

ఆంధ్రప్రదేశ్ లో 175 శాసనసభ స్థానాలకు, 25 లోక్ సభ స్థానాలకు మే 13న ఒకే విడత ఎన్నికలు జరుగుతాయి. ప్రధానమైన పోటీ ఎన్.డి.ఏ భాగస్వాములైన భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన కూటమికి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి మధ్య జరగనుంది. కొన్ని స్థానాలు మినహా అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల జాబితాను వెల్లడించాయి. మేమంతా సిద్ధం నినాదంతో వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించగా, ఎన్.డి.ఏలో ప్రధాన భాగస్వామి అయిన తెలుగుదేశం ప్రజాగళం నినాదంతో ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. తాజా సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 4 కోట్ల 9 లక్షల మంది ఓటర్లున్నారు. పురుషుల కంటే మహిళల సంఖ్య కాస్త ఎక్కువుగా వుంది. ఈసారి 9 లక్షల మంది మొదటిసారిగా ఓటు

వేస్తున్నారు. ఏప్రిల్ 18న ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల గెజిటెడ్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 25 లోగా నామినేషన్లు దాఖలు చేయాలి. 13న పోలింగ్, 4న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నది.

ఎన్.ఎస్.డి.

Karnataka -Eloctoral Participation

కర్ణాటకలో ఈసారి ఓటర్లు అత్యధిక సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల విభాగం చర్యలు ప్రారంభించింది. కళాశాలలు, బస్తీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. అదేవిధంగా ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు రోడ్షోలు, ర్యాలీలు కూడా నిర్వహించనుంది. కర్ణాటక అదనపు ముఖ్య ఎన్నికల అధికారి ఎం కూర్మారావు ఆకాశవాణితో బెంగళూరులో మాట్లాడుతూ 2019 లోక్సభ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ నమోదయిందని, ఈసారి ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఎన్.ఎస్.డి.

REV-MAHA-ELECTION UPDATES

మహారాష్ట్రలో రామ్ టేక్ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రష్మీ బర్వే కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేశారు. సామాజిక న్యాయం శాఖలోని కుల పరిశీలన సంఘం ఈరోజు ఈమేరకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో లోక్ సభ ఎన్నికల రెండవ దశ నామినేషన్ల స్వీకరణ ఈరోజు ప్రారంభమైంది. నాందేడ్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థి జఫర్ అలీ ఖాన్ మహమూద్ అలీ ఖాన్ పఠాన్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.

ఎన్.ఎస్.డి.

MEA CHINA

అరుణాచల్ ప్రదేశ్ ఇంతకుముందు, ఇప్పుడు, ఎప్పుడూ కూడా భారతదేశంలో విడదీయరాని అంతర్భాగమని విదేశీ వ్యవహారాల శాఖ ఈరోజు పునరుద్ఘాటించింది. కొత్త ఢిల్లీలో ఈమధ్యాహ్నం విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైస్వాల్ సమాధానమిస్తూ... అరుణాచల్ ప్రదేశ్ విషయంలో మనం ఎప్పుడూ స్పష్టంగానే వున్నామన్నారు.  చైనా ఎన్నిసార్లు తనకిష్టమైన రీతిలో నిరాధారమైన వాదనలు చేస్తున్నా భారత విధానం మాత్రం మారదని తెలిపారు. రష్యా సైన్యం అధీనంలో వున్న భారత జాతీయులు తిరిగి వచ్చే విషయంపై విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి మాట్లాడుతూ... ఆ దేశ అధికారులతో ఈ విషయంపై తమ శాఖ సంప్రదింపులు జరుపుతూనే వుందని, వీలైనంత తొందరగా వారిని విడుదల చేయమని గట్టిగా కోరుతూనే వుందని స్పష్టం చేశారు.

ఎస్.ఎస్.డి.

NTA-JEE Mains

ఈ సంవత్సరం జేఈఈ మెయిన్స్ రెండవ సెషన్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్ర నగర సమాచారం తెలిపే అడ్వాన్స్ ఇంటిమేషన్ స్లిప్ నునేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎంటీఏ జారీ చేసింది. జేఈఈ మెయిన్స్ ఏప్రిల్ 4 నుంచి 12 వరకు దేశం లోని 319 నగరాల్లో  జరగనుంది. దేశం వెలుపల కూడా 22 నగరాల్లో ఈ పరీక్ష జరుగుతుంది.ప్రతిరోజు రెండు షిఫ్టుల్లో పరీక్ష ఉంటుంది.మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. 12వ తేదీన మాత్రం ఉదయం షిఫ్ట్ మాత్రమే ఉంటుంది.

ఎస్.ఎస్.డి.

**PREZ - INFRASTRUCTURE**

President Droupadi Murmu has emphasized that the infrastructure and construction projects should be made climate-friendly and energy-efficient. Addressing a group of Assistant Executive Engineers of Central Public Works Department, CPWD, at Rashtrapati Bhavan today, the President said, the buildings, roads and other infrastructure should be sustainable, energy-efficient and environment-friendly. The President added that the engineers should be innovative in their approach so that they can effectively deal with emerging challenges. The President asked young engineers to not work in silos but adopt a collaborative, forward-looking and technology-driven approach. President Murmu said that new and emerging technologies such as Artificial Intelligence, machine learning and robots are changing traditional thinking. President Murmu said that green construction is the need of the hour and innovative methods of construction have the potential to transform this sector.

**KARNATAKA-ELECTORAL PARTICIPATION**

The Chief Electoral Office in Karnataka is making efforts to improve the voters turnout in the Second Phase of Lok Sabha election for which the notification was issued today. It is approaching voters through Electoral Literacy clubs by going to colleges and approaching the Resident Welfare Association or holding rallies and road shows. The Additional Chief Electoral Officer in Karnataka M Kurma Rao has spoken exclusively to Akashvani News in Bengaluru on the efforts being made to improve the voters turnout in the polling booths that recorded below average turnout in the 2019 Lok Sabha election.

**(Byte of M Kurma Rao)**

**REV. NTA-JEE MAINS**

National Testing Agency (NTA) has issued advance intimation slip for the allotment of examination city to the applicants who are appearing for the second session of the JEE Mains exam this year. The session two of the Joint Entrance Examination (JEE) Mains is scheduled to be conducted from 4th of April to 12th of April at various centres across three **hundred** nineteen cities throughout the country including twenty two cities outside India. The exams will be held in two shifts each day. The first shift will be held from 9 AM to 12 noon and the second shift will be held from 3 PM to 6 PM in the evening. However, the exam which is scheduled to be held on 12th of April will be conducted in the morning shift only. The candidates can check and download their examination city through NTA's website using their application number and date of birth. The agency in a statement also noted that this examination city intimation slip cannot be used as the admit card by the candidates. It said, this is the

advance information for the allotment of the city where the examination centre will be located.

**BJP- JHARKHAND LS POLLS**

BJP and Sudesh Kumar Mahto led All Jharkhand Students Union (AJSU) have finalised seat sharing agreement for the Lok Sabha polls in Jharkhand. Under the alliance, BJP will fight on 13 seats while AJSU will contest on Giridih Parliamentary constituency in the state. This was announced by BJP General Secretary Arun Singh in a social media post.

**PM LAWYERS LETTER**

Prime Minister Narendra Modi today alleged that to browbeat and bully others is vintage Congress culture. In a social media post referring to the letter written by a group of lawyers to Chief Justice of India DY Chandrachud expressing concern over attempts to undermine the judiciary's integrity, Mr Modi said five decades ago, Congress had called for a committed judiciary. He claimed that Congress wants commitment from others for their selfish interests but desists from any commitment towards the nation. He said that it is no wonder that 140 crore Indians are rejecting them.

Prominent lawyers including Harish Salve, Manan Kumar Mishra, and Pinky Anand have written to the Chief Justice of India. In the letter, they alleged that a vested interest group is trying to pressure the judiciary, influence judicial process and defame courts on the basis of frivolous logic and stale political agendas. They said their pressure tactics are obvious in political cases, particularly those involving political figures accused of corruption.

SSP-I 28-03-2024

REV-MAHA-ELECTION UPDATES

In Maharashtra, the caste certificate of Congress candidate from Ramtek Lok Sabha Constituency, Rashmi Barve has been invalidated by the Caste Verification Committee of Social Justice and Special Assistance Department's Caste Verification Committee today. The filling of nominations for the second phase of Loksabha elections have been started in the state. The Independent candidate Zafar Ali Khan Mehmood Ali Khan Pathan has filed his nomination paper in Nanded constituency.

<><>C Prarthna, NIVEDITA, MUMBAI, MAIL/PKM, 1808 HRS

AP-STATE PROFILE (with V/C)

In Andhra Pradesh the simultaneous elections for the 175 State Assembly seats and 25 Lok Sabha seat are scheduled to be held in the fourth phase on 13 th of May. A

report.
(V/C-Allu Murali/Sri Sai Vempati)

*The major electoral contest in Andhra Pradesh is seen to be between the NDA coalition of the Bharatiya Janata Party-Telugu Desam-Jana Sena combine and the incumbent YSR Congress Party. Barring a few seats, all the political parties have announced the list of candidates contesting the elections. While the YSR Congress Party has started its election campaign with the slogan "Memantha sidham", meaning we are ready for the polls, the TDP, the major player in the NDA coalition in Andhra Pradesh is campaigning with the slogan "Praja Galam", meaning voice of the people. The Congress Party has also started its election campaign in the state. As per latest electoral roll, there are about 4.09 crore electors in Andhra Pradesh with female voters slightly outnumbering the male. More than 9 lakh first time young voters have registered their votes. The Gazette Notification for the elections in Andhra Pradesh scheduled to be issued on 18th April, with the last date for nominations being 25th April. Polling will take place on 13th May and counting on 4th June. Election commission is making elaborate arrangements to ensure free and fair elections in the state. With Allu Murali, this is Sri Sai Vempati for Akashvani News, Vijayawada.*

<>Allu Murali/Sri Sai Vempati/Vijayawada/MAIL/1806 hrs.

GAURAV :: LAXMI SSP-I
28-03-2024
BIHAR NOMINATIONS (with V/C)

In Bihar, the nomination process for the first phase of Lok Sabha elections in Gaya, Aurangabad, Nawada and Jamui parliamentary constituencies ended today. Scrutiny of nomination papers will take place on 30th March and the last date of withdrawal of candidature is 2nd April. Polling will be held on 19th April for this phase. Our correspondent reports that on the last day majority of candidates submitted their nomination papers. In the first phase BJP is contesting on two seats and Lok Janshakti Party (Ramvilas) and Hindustani Awam Morcha have fielded candidates on one each seat. From the Grand Alliance opposition RJD is contesting on all four seats. A report:

V/C Dharmendra

*On the last day candidates from BJP, RJD, LJP (R), BSP and other parties filed their nomination papers. Former Chief Minister and Hindustani Awam Morcha patron Jitan Ram Manjhi and his rival from RJD Kumar Sarvjeet filed nomination papers from Gaya parliamentary constituency. Vivek Thakur son of former Union Health Minister CP Thakur filed nomination papers from Nawada constituency as a BJP nominee. Former Director General of Health Services Dr. Jagdish Prasad submitted his papers from Jamui Lok Sabha seat. LJP (R) nominee Arun Bharti from Jamui, RJD candidates Archna Kumari Ravidas and Abhay Kumar Kushwaha from Jamui and Aurangabad constituencies are prominent candidates who filed their nominations for the first phase. Dharmendra Kumar Rai, Akashvani News Patna.*

Meanwhile, the nomination for the second phase of Lok Sabha elections in five

parliamentary constituencies of Kishanganj, Katihar, Purnia, Bhagalpur and Banka also began today. Nomination work for these five Lok Sabha constituencies will end on 4th April and scrutiny will be held on the next day. Polling will take place on 26th April. On the first day of nomination for the second phase JD(U) nominee Santosh Kumar Kushwaha filed his nomination papers from Purnia parliamentary constituency.
<>DHARMENDRA/PATNA/MAIL/1757 hrs.

**MEA CHINA**

External Affairs Ministry today reiterated that Arunachal Pradesh was, is and will remain an integral and inalienable part of India. Responding to media queries in New Delhi this afternoon, Ministry spokesperson Randhir Jaiswal said India's position on the matter of Arunachal Pradesh has been made very clear time and again. He stressed that China may repeat its baseless claims as many times as they want but that is not going to change India's position.

On Indian nationals seeking discharge from Russian Army, the spokesperson said, Ministry is constantly in touch with Russian authorities over the matter. He said India has taken it up strongly for them to have its nationals released and discharged as early as possible.